విశ్వవిద్యాలయాలు సమాజానికి వెన్నుముక లాంటివి

ప్రొఫెసర్ హరగోపాల్

విజయవంతంగా ముగిసిన తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ అధ్యాపకుల మహా సదస్సు

సికింద్రాబాద్, మార్చ్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): విశ్వవిద్యాలయాలు సమాజానికి వెన్నెముక లాంటివని ప్రొఫెసర్ హరి గోపాల్ అన్నారు. గురువారం రోజు ఓయూ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ రాష్ట్రస్థాయి సదస్సుకి హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ గూర్చి డాక్టర్ ఏ పరశురామ్ అధ్యక్షతన యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ కాంట్రాక్ట్ తెలంగాణ స్టేట్ (UTAC-TS) ఆధ్వర్యంలో మహాసదస్సును నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ రమా మేల్కోటే, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ పిఎల్ విశ్వేశ్వరరావు, లు హాజరయ్యారు. సదస్సును ఉద్దేశించి ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తూ ఇక ముందు కాంట్రాక్ట్ అనే వ్యవస్థను యూనివర్సిటీలో ఉంచకూడదు అని మాట్లాడారు. అలాగే కాంట్రాక్టు అధ్యాపకుల ఉద్యోగ భద్రత ప్రభుత్వం తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇది సామాజిక న్యాయం లో భాగం అని కూడా అన్నారు. ఇది సమాజ అవసరం అని నొక్కి వక్కానించారు విశ్వవిద్యాలయాలు సమాజానికి వెన్నెముక లాంటివని అన్నారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ప్రభుత్వంతో సమస్యను విన్నవించి మీకు న్యాయం జరిగేటట్టు చూస్తానని చెప్పారు. విశ్వవిద్యాలయాలు సమాజానికి మూల స్తంభాలన్నారు. ప్రొఫెసర్ పి ఎల్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్ అధ్యాపకుల వ్యవస్థ కొనసాగడం దురదృష్టకరం అని వీళ్ళని రెగ్యులరైజ్ చేయడము రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కు గా చెప్పారు. ప్రొఫెసర్ రమా మేల్కోటే మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్ట్ అధ్యాపకులను వెంటనే రెగ్యులరైజే చేయాలని కోరారు అలాగే ఇది సామాజిక బాధ్యత అని గుర్తించారు.

ఈ మహా సదస్సుకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అద్యాపకులు భారీ సంఖ్యలో పాల్గొని రాష్ట్ర స్థాయి మహాసభను విజయవంతం చేశారు.

ఈ సదస్సులో డాక్టర్ ఎం జితేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రేమయ్య, పాలమూరు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ భూమయ్య, చేగుంటి రవికుమార్, కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ చిర్రా రాజు, తెలంగాణ మహిళా యూనివర్సిటీ డాక్టర్ వినీత పాండే, డాక్టర్ రవికుమార్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ డాక్టర్ శ్యాంసుందర్, డాక్టర్ తిరుపతి, జేఎన్టీయూ డాక్టర్ శివారెడ్డి, డాక్టర్ సురేష్, జే ఎన్ ఎఫ్ ఏ యూ డాక్టర్ రామకృష్ణయ్య మరియు డాక్టర్ కాంతారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ డాక్టర్ యశ్వంత్, తెలంగాణ యూనివర్సిటీ డాక్టర్ నారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డాక్టర్ నాగరాజు, త్రిబుల్ ఐటీ బాసర డాక్టర్ శ్రీశైలం, ఉపేందర్ మరియు డాక్టర్ కృష్ణ కృష్ణ ప్రసాద్, ఈ సదస్సుకు టీ అట్ట అధ్యక్షులు డాక్టర్ రామేశ్వర్, తూటా ఓయూ ప్రెసిడెంట్ డాక్టర్ ఉపేందర్, ఓయూ క్యాప్ అధ్యక్షుడు డాక్టర్ ధర్మతేజ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మహిళల ఐక్యతకు చిహ్నం మహిళా దినోత్సవం

వరల్డ్ వుమెన్స్ డే, మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్ మార్చ్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశ నిర్మాణంలో మహిళల పాత్ర చాలా గొప్పదని, అనేక రంగాల్లో మహిళలు తిరుగులేని నాయకత్వాన్ని పోషిస్తున్నారని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళలందరికీ వరల్డ్ వుమెన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని, అంతరిక్షం వరకు వారి సేవలు కొనసాగుతున్నాయని, ఇది మహిళలకు, విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎన్ని అవాంతరాలు, ఆటంకాలు వచ్చినా సమాజంలో మహిళలు రాణిస్తూనే ఉన్నారని, వారందరినీ గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వాలంబనకు డ్వాక్రా రుణాలు, స్వయం ఉపాధి మార్గాలతో పాటు, గర్భిణులు, బాలింతలకు ప్రోత్సాహకాల వంటి కార్యక్రమాలు చేపట్టిందని డిప్యూటీ మేయర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా సమానంగా ఉన్నారని డిప్యూటీ మేయర్ కొనియాడారు. మరియు రాష్ట్ర ప్రజలకు గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలందరికి మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, ఆ దేవదేవుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆశిస్తూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తెలిపారు.

జే ఎం జె నర్సింగ్ కాలేజీలో మహిళా దినోత్సవ సంబరాలు

జూబ్లీహిల్స్ మార్ట్ 7(వాయిస్ టుడే) సనత్ నగర్ లో ఉన్న జయం జె నర్సింగ్ కాలేజ్ లోని అంతర్జాతీయ ఉమెన్స్ డే సంబరాలు చాలా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జి కళార్చన సెక్రెటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ హైదరాబాద్..సిస్టర్ బాంధవి జయం జే కాలేజ్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ సిస్టర్ నిర్మల ఇంచార్జ్ కాలేజ్ సెక్రెటరీ ... ఈ కకార్యక్రమం నిర్వహించిన సుమన్ రాయ్ సైకాలజిస్ట్ ప్యార లీగల్ వాలంటీర్.. పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు

బహుజనులను మోసం చేస్తున్న బీఎస్పీ, అగ్రవర్ణాల ఏజెంట్‌గా మారిన ఆర్ఎస్పీ

గాలి వినోద్ కుమార్

సికింద్రాబాద్, మార్చ్ 07 (వాయిస్ టుడే ప్రతినిధి): అసెంబ్లీ ఎన్నికల దాకా తెలంగాణ నియంత కెసిఆర్ పాలనను దొరల గడిలను కూలగొట్టి ఏనుగుపై ఎక్కి ముఖ్యమంత్రిని అవుతానన్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్పి, బహుజనులను మోసం చేసి అగ్రవర్ణాల ఏజెంట్గా మారి కేవలం తన స్వార్థం కోసం టిఆర్ఎస్ తో అనైతికంగా పార్లమెంటు ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ విమర్శించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బీఎస్పీ పొత్తు బిజెపికి మేలు చేసి దేశంలో మనువాద పార్టీ మళ్లీ అధికారంకు రావడానికి దళితుల సాంప్రదాయ కాంగ్రెస్ ఓట్ బ్యాంకు ను కొల్లగొట్టడానికి ఈ అనైతిక బహుజన సిద్ధాంతా వ్యతిరేక బిఆర్ఎస్ తో బీఎస్పీ పొత్తు పెట్టుకుందని, ఆర్ ఎస్ పి అగ్రవర్ణాల ఏజెంట్ గా మారి బహుజనులు అధికారంలోకి రాకుండా తానే అడ్డుగా మారాడని ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ ఆరోపించారు.

నిరుపేదల ఆరోగ్యానికి అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి : మార్చి 7(వాయిస్ టుడే) ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సాయి చరణ్ కాలనీ కి చెందిన సుబ్బారావుకి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ద్వారా మంజూరైన రూ. 60 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతర సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యానికిగురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పోతుల రాజేందర్, కాశినాథ్ యాదవ్, శ్రీనివాస్ చౌదరి, ఎల్లం నాయుడు,వేణు మరియు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రాజకీయ పోరాట సమితి యువజన విభాగం (BRPSY) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బోయినపల్లి సాయి చంద్ నియామకం

బీసీ రాజకీయ పోరాట సమితి యువజన విభాగం (BRPSY) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ పట్టణానికి చెందిన బోయినపల్లి సాయి చంద్ ను నియమిస్తూ బీసీ రాజకీయ పోరాట సమితి (BRPSY) రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. బీసీల రాజకీయ అధికారం కోసం, బీసీ నాయకత్వాన్ని పెంపొందించేందుకు నిరంతరం పని చేయాలని సూచించారు. ఎంతో నమ్మకంగా తనకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలు ఆత్మ గౌరవంతో ఎదగాలి

రామోజీ ఫిలింసిటీలో మంత్రి సీతక్క.

మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.

ఇబ్రహీంపట్నం: మార్చి7 (వాయిస్ టుడే) అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, గురువారం సాయంత్రం రామోజీ గ్రూప్ సంస్థల అధ్వర్యంలో, రామోజీ ఫిలింసిటీలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన, తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మరియు మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి అనసూయ సీతక్క. ఈ కార్యక్రమంలో రామోజీ ఫిల్మ్ సిటీ ఎండీ చెరుకూరి విజయేశ్వరి మరియు రామోజీ గ్రూప్ సంస్థల మహిళా సిబ్బంది పాల్గొన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళలు సమాజంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఈ రోజుల్లో మహిళలకు ప్రత్యేక గౌరవం దక్కుతుందని ఆమె కొనియాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలకు, రామోజీ సంస్థలలో పనిచేస్తున్నాను మహిళా మణులకు ప్రత్యేక. శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అనాజ్ పూర్ గ్రామ కాంగ్రేస్ పార్టీ శ్రేణులు సీతక్కకి స్వాగతం పలకడం జరిగింది.

ఘనంగా మహాశివరాత్రి ఏర్పాట్లు.

పాల్గొనున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

ఇబ్రహీంపట్నం: మార్చి7 (వాయిస్ టుడే) యాచారం మండలం ,నందివనపర్తి గ్రామంలో శ్రీశ్రీశ్రీ నందీశ్వర క్షేత్రం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కమిటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు, శుక్రవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొననున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం ఘనంగా ఏర్పాట్లు చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా, సకల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. నియోజకవర్గంలోని వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కృపకు పాత్రులు కాగలరని మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, రాచర్ల వెంకటేశ్వర్లు కోరారు.

పవిత్ర రంజాన్ మాసం ప్రార్థనల కోసం తగిన ఏర్పాట్లు చేయాలి: ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 7) : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఆదేశాల మేరకు నియోజకవర్గానికి చెందిన అన్ని విభాగాల అధికారులు పలువురు మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాయకులు రంజాన్ పండుగ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మత పెద్దలు రంజాన్ పండుగ పురస్కరించుకొని కల్పించవలసిన సదుపాయాలను అధికారుల దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన అధికారులు ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా ప్రార్థన మందిరాల వద్ద ఎటువంటి అసౌకర్యం కలగకుండా వీధిదీపాలు, త్రాగునీటి సరఫరా, రోడ్ల మరమ్మత్తులు, పారిశుద్ధ్యం వంటి పనులు పూర్తిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు, మైనార్టీ సోదరులు, టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

నిర్వహించిన మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా

జూబ్లీహిల్స్ 7 మార్చ్ (వాయిస్ టుడే) బోరబండ తుర్రె బాస్ ఖాన్ కమిటీ హాల్ లోని బోరబండ కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బోరబండ లోని పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించిన . మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.